

# సుందరిలో సుందరి

ఉన్నట్టుండి ఆకాశంలో కారుమేఘాలు కమ్ముకొని నిలబడిపోయింది సుందరి. సుమారు గంటసేపటినుంచి వానగా వెళ్ళింది. మ్యాటినీ సినిమా తిరిగివచ్చేవాళ్ళ ఆడుకుని వచ్చారు. సాయంత్రం ఆరుగంటలయినా అలాగే నిలబడివుంది సుందరి. కనులు చూస్తూ వస్తావని చెప్పి రాజే, పొకనే అటుగా బయటికి రావడంతోనే చీకటిచీకటిగా ఉంది. వర్షం వచ్చేటట్టుంది. ఉన్నాయిగాని దృష్టి అక్కడ లేనేలేదు. సుందరితల్లి వచ్చారు. తినావా ఏంటాని [illegible] అదే [illegible] కిటికీరెక్కకి ఆనుకుని నిలబడి బయటికి చూస్తూ. శాంతమ్మగారు గుళ్ళో పురాణం వినటానికని మధ్యాహ్నం వెళ్ళిందనుకుంది చెండిళ్ళు మాధవి, వీవరికి.

వాళ్ళు ఎవరు ఇంకా అలుపూ లేరు; అజా లేరు. తల నొప్పిగా ఉందని సగంలోనే సెలవు పెట్టింది సుందరి. చల్లగా ఒంటిని రాసుకుంటూ వెళ్ళింది, పిల్లగాలి.

ఇంకా కొద్దిసేపట్లోనే వర్షం వచ్చేటట్టు ఉంది. అట్లాగే బొమ్మలాగా నిలబడి ఆకాశంలో పరుగులు పెడుతూన్న మేఘాల్ని చూస్తూంది సుందరి.

కాని మనస్సు మాత్రం సుదూరతీరాలలో పరిభ్రమిస్తూ ఉన్నది. స్పష్టమయిన తెరువులేని ఆలోచనలు మనస్సులో ఝంఝామారుతంవలె ఊగిసలాడుతూ ఉన్నాయి సుందరికి.

అవును. నిన్నటిరోజున కాలేజీలో కనబడి ఊర్మిళ చెప్పిన మాటలు ఇంకా చెవులలో మోగుతూనే ఉన్నాయి సుందరికి. అప్పటినించీ మనస్సు అస్థిమితంగానే ఉన్నది.

శేఖరం తిరిగి వచ్చాడట, మద్రాసునించి!

ఇప్పుడు శేఖరం మద్రాసులో ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడట, పెద్ద జీతంతో.

“సుందరీ! మా అన్నయ్య ఎంతో మారిపోయాడు. ఇదివరకటి ఉత్సాహమే లేదు. మొహం లోపలికి పోయింది. వెంట్రుకలు పలచబడ్డాయి. కళ్ళు నీరసంగా ఉంటాయి. వాడు ఇట్లా అయిపోవటానికి కారణ మేమంటావు?” అన్నది ఊర్మిళ, నిన్న. అని తన కళ్ళ లోనికి సూటిగా చూసింది.

తను దానికి ఏమని జవాబు చెప్పుతుంది? ఆ మాటలు తన గుండెను చీల్చివేశాయి. మనస్సులో ఆరని మంటలను రేపాయి. హృదయం బాధగా ముకుళించుకు పోయింది. ఏమీ మాట్లాడటానికి నోరు పెగిలి రాలేదు.

ఇప్పుడు శేఖరం హాస్పిటల్‌లో ఉన్నాడట! అస్థిపంజరంలా అయిపోయాడట, పాపం!

“సుందరీ! వాడు పిచ్చివాడయిపోతున్నాడు. ఆ సంగతి నా ఒక్కదానికితప్ప ఎవరికీ తెలియదు. ఆ బాధే వాడి

## పోలడుగు వెంకటేశ్వరరావు

మనస్సును దావానలంలాగా దహించుకుని పోతున్నది. వాడికి కొంచం ఉపశమనం కలుగుతుంది, మన స్నేహాన్ని దృష్టిలో పెట్టుకునయినా ఒకసారి వచ్చి వాణ్ణి చూసి వెళ్ళు, సుందరీ! వాడి ప్రాణాలు నీ చేతులలో ఉన్నాయి” అని ఎంతో ప్రాధేయపడి అడిగింది. అప్పుడు ఊర్మిళ కనులలో నీరు చిప్పిల్లినది.

తను దోషివలె తల వంచుకుని మౌనంగా విన్నది. మనస్సులోపలనే బాధతో కొట్టుమిట్టాడిపోయింది. సమాధానంగా ఏమీ చెప్పలేకపోయింది ఊర్మిళకి అప్పుడు.

తనను గురించి ఊర్మిళ ఏమి అనుకున్నదో?

తాను ఎంత కఠినాత్మురాలిగా ఊహించి ఎంతగా శపించిందో?

సుందరి కనులవెంట నీరు ఊరి చెంపలమీదుగా జారి భుజంమీద పడింది.

శేఖరం వట్టి పిచ్చివాడు!

కనకనే దురదృష్టం వెంటపడి తరుముతూఉన్నా, తనే కావాలని పట్టుపట్టి కూర్చున్నాడు. కాని అది అంత సులభమయినది కాదనీ, అందులో విడిపడని చిక్కులు ఎన్నో ఉన్నాయనీ అతనికి తెలియదా?

మరి, తెలిసినా అంత మొండిపట్టు ఎందుకు? తన మనస్సు ఎందుకు మార్చుకోడు?!

ఏమో!

అసలు, అతనికి ఏమి తక్కువని?!

అందం ఉంది. చదువు ఉంది. మంచి ఉద్యోగం ఉంది. అతని హితవు కోరే స్వజనం ఉంది. ఆస్తిపాస్తులు ఉన్నాయి. కో అనాలేగాని కోటిమంది కన్యలు అతని పాదాలముందు వాలుతారు, నిమిషాలమీద.

కాని, అతను తననే కోరాడు! తననే ఆరాధించాడు. అది తన అదృష్టమేనా!

“సుందరీ! నిన్ను ప్రేమించాను. నా మనస్సును పూజాప్రసూనంగా నీకు సమర్పించాను. నన్ను ఏమి చేస్తావు? నీ నోటివెంట మధురమయిన నీ అంగీకృతి



ఎప్పుడు వింటానూ?'' అన్నాడు ఒకరోజున శేఖర్ తో జనాంతికంగా.

తన మనస్సు మధురభావనలతో మూగపోయింది. అవ్యక్తమయిన ఆనందంతో ఊగిసలాడింది. ఆశలు రెక్కలు విప్పుకుని ఎగిరాయి తన అంతరంగాకాశంలో. సిగ్గుపడి ముడుచుకుపోయింది. నిజంగా తను అదృష్టవంతురాలు!

శేఖరం తనని కోరటము, తనలాంటి కన్యకి దేవుడిచ్చిన వరము!

కట్నాలు ఆకాశం అంటుతూఉన్న ఈ రోజులలో శేఖరంవంటి యువకులే ఆదర్శాలని సంఘానికి చెప్పగలరు, ఆ విషయంలో.

తను పంకంలో నిలబడిఉన్న సుమబాల. శేఖరం దయార్ద్రాంతఃకరణుడైన తన స్వామి. తనని ఉద్ధరించ బూనుకొన్న దయామయుడు.

శేఖరం అంటే ఊర్మిళకీ, తల్లిదండ్రులకీ ఉన్న ఆదరణ తనకి తెలుసు. అతని కోరిక వాళ్ళచే తిరస్కరించదగిన స్థితిని ఎన్నడూ కలిగిఉండదు. అతడు ఉన్నతుడైన వ్యక్తి. శేఖరం భావాలూ ఉన్నతమయినవే. మనిషి మహోన్నతుడు!

నిజం! శేఖరం తన నుద్ధరించనున్న కారుణ్యమూర్తి.

అతనికి తన్నుతాను సమర్పించుకోవటముతప్ప ప్రతిగా ఏమి ఇవ్వగలదు? ఇటువంటి ఆలోచనలు దోబూచులాడి హృదయం అవ్యక్తానందంతో ఊగిసలాడేది సుందరికి, ఆ రోజులలో.

ఇంకా తను మనస్సు విప్పి శేఖరానికి చెప్పనేలేదు. మనస్సులో సిగ్గుతెరలు ముసురుకొనే ఉన్నవి. ఈ లోగానే, ఉద్యోగరీత్యా తనని విడువలేక బాధపడుతూ, మద్రాసు వెళ్ళిపోయాడు శేఖరం. అతని కనులలోని బాధ తనకి ఆకళింపు అయింది, అప్పుడే. కాని . . . సుందరి నాన్నగారు రామమూర్తిగారు ఎప్పుడూ అనారోగ్యంతో ఉండేవారు.

ఆయన నవ్వుతూ అంటూ ఉండేవారు అప్పుడప్పుడూ, బతికున్న రోజులలో: "సుందరీ! నువ్వు మగపిల్లవాడివైతే నా కెంతో తృప్తిగా ఉండేది. పిల్లల్లో తెలివితేటలకి నువ్వే మగబిడ్డవయి ఉంటే ఎంతో బాగాఉండేది, నిజంగా.

గుండెజబ్బు మనిషినయిన నేను ఏమయిపోయినా, ఈ కుటుంబం ఏమయిపోతుందన్న చింత నాకు ఉండేదిగాదు. నేను ఎప్పుడో ఇలా మాట్లాడుతూనే రాలిపోతాను.

తరవాత ఈ కుటుంబభారం నీదేనమ్మా!''

ఆ మాటలు విని ఉలిక్కిపడేది సుందరి.

తన తరవాత రాణి, లలిత, మాధవి ఉన్నారు. అందరూ ఆడపిల్లలే.

రాణి అప్పుడు స్కూలులో చేరి చదువుతూ ఉన్నది.

లలిత ఇంటివద్దనే ఉండిపోయి, అప్పుడప్పుడే ఆదీ హిందీ ప్రారంభించింది.

మాధవి ఇంకా చిన్నపిల్ల.

పిల్లందరూ ఉన్నారు. అమ్మ ఉన్నది.

'నాన్న లేకపోతే ఈ కుటుంబం నిజంగా ఏమి కావాలి?' అని సుందరి మనస్సు భయంతో వణికి పోయింది. అది నిజంగా భయంకరమయిన ఆలోచన!

శేఖరాన్ని గురించిన మధురమయిన ఆలోచనలు ఇంకా ఒక రూపం సంతరించుకొనలేదు. శేఖరానికి నోరువిప్పి తన మనస్సు ఎరుకపరచలేదు, అప్పటికి. అంతలోనే ఆ దారుణం జరిగిపోయింది.

తండ్రి రామమూర్తిగారు ఒకరోజున నిద్రలోనే శాశ్వతంగా కన్నుమూశారు. తమ కుటుంబాన్ని అంధకారం ఆవరించుకుంది, రెండేళ్ళ క్రితం ఆ విధంగా. తను అప్పటికి బి. ఎ. పూర్తిచేసిఉండటంవల్ల, నలుగుర్ని పట్టుకుని అదే కాలేజీలో ట్యూటరుగా ఉద్యోగం సంపాదించుకున్నది.

వెనక ఏమి ఆధారం లేకపోవటంవల్ల అదే ఊతగా నిలిచింది తమ కుటుంబానికి.

రాణి బాగా చదువుతున్నది. మంచి మార్కులు వస్తున్నాయి. డాక్టరు అవుదామని దాని ఆశ. వాళ్ళు ఇంకా చిన్నపిల్లలు. ప్రపంచమంటే ఏమిటో ఇంకా తెలీదు.

వాళ్ళు మానసికంగా, శారీరికంగా ఎదగటానికి ముందుగా ఆరోగ్యకరమయిన వాతావరణం అవసరం. దానికి ముఖ్యంగా కావలసింది కుటుంబం ఆర్థిక ప్రతిపత్తి.

పేదరికం అతి భయంకరమయినది. మనుష్యులను శారీరికంగా, మానసికంగా పీల్చి పిప్పిచేసి, విలువలను నిమిషంలో నాశనం చేయగల శక్తి పేదరికానికున్నది.

ఆ పరిస్థితిలో ఆశలన్నీ తనమీదే నిలుపుకుని ఉంది తల్లి.

ఆ తరవాత శేఖరం అనేకసార్లు ఊర్మిళద్వారా తనని అర్థించాడు.

ప్రేమనిండిన మనస్సుతో ఎన్నో ఉత్తరాలు రాశాడు.

"నువ్వే నా దేవివి. నీ జ్ఞాపకాలు నన్ను శలభంవలె మాడ్చివేస్తున్నవి. నేను నిన్ను మరిచిపోలేను. నేను అశక్తుణ్ణి. నీ అంగీకారం తెలిపితే మన వివాహానికి ఎక్కువకాలం పట్టదు. మావాళ్ళకి చెప్పి మాట్లాడతాను. నువ్వు మాట్లాడవేమి, సుందరీ!

నా ఉత్తరాలకి సమాధానం లేదేమి?'' అంటూ కలవరించాడు. పలవరించాడు. దీనంగా అర్థించాడు. కోపం ప్రకటించాడు.

"నీకు హృదయం లేదు. నేను రేపు ఏమయినా అయిపోతే నీకు సంతోషం కలుగుతుందా? అదే నీ కోరిక అయితే అట్లాగే అవుతానులే'' అంటూ శపించాడు.

తను నవ్వింది, సంతోషపడింది, మందలించింది— శేఖరం అమాయికతకి, అతని ప్రేమలోని నైర్మల్యానికి, అతని తొందరపాటుకి! అంతా తనలోనే.

తను బాధపడింది, మనసులోనే ఏడిచింది — తన అసహాయతకి, తను అతన్ని ఆ రకంగా బాధపెడుతూ ఉన్నందుకు.

కాని అతని బాధని మాన్పటానికి తను ఏమి చేయగలదు?! తనతోపాటు వీళ్ళు అందరినీ శేఖరం నెత్తిమీద పెట్టటం ఎన్నటికీ జరగని పని. అభిమానంగల అమ్మ ఆ సంగతివింటే తల పగలగొట్టుకుంటుంది. తను పూర్తిగా నిస్సహాయురాలు. తనని ఎవరూ నిర్బంధించరు, నిజమే. కాని, తన చుట్టూ బంధాలు వాటంతట అవే అల్లుకొన్నాయి. వాటిని ఛేదించుకుపోగల శక్తి తనకి ఉన్నది. కావాలంటే తను వాళ్ళని వదిలిపెట్టి శేఖరాన్ని పెళ్ళి చేసుకోగలదు. అందులో ఎంత స్వార్థం! ఆ పని తను చెయ్యగలదా?! మనస్సులో ఊగిసలాడుతున్నది, సుందరి. శేఖరానికి ఎట్లా ఉందో?

అతనికి శుభం కలుగు గాక! భగవంతుడు అతన్ని రక్షిస్తాడు. శేఖరం నిజంగా ఎంతో ఉత్తముడు.

డాక్టర్ వాసూస్
కేశరాజ్ హెయిర్ ఆయిల్
మెడికేటెడ్
పెర్ఫ్యూమ్డ్



★ అకాలముగా జుట్టు నెరియుట, పలుచబడుట మరియు ఊడిపోవుటలను మాన్పును.

★ నిరంతర మానసిక పరిశ్రమల వలన వేడెక్కి, బాధిన మెదడుకు చలువ చేసి ఉత్తేజ పరచును.


★ ఎండ, నిద్రలేమి, మానసిక పరిశ్రమల వలన వచ్చు తల నొప్పి, కళ్ళమంటలు, పోటు, పీడుకారుటలనుమాన్పును.

★ ఆరోగ్యవంతమైన కేశ సంపదను వృద్ధి పరచి అందమును పెంపొందించును.

★ కేశరక్షణకు, కేశ పోషణకు, కేశ వృద్ధికి, కేశ సౌందర్యమునకు సాటిలేనిది కేశరాజ్ హెయిర్ ఆయిల్

మీ కేశములకు సంబంధించిన సమస్యలకు శాస్త్రీయమైన సమాధానం కావాలా? వివరములతో ఉత్తరం వ్రాయండి.

రిసెర్చి అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్
డాక్టర్ వాసూ ప్రోడక్ట్సు
రాజమండ్రి 2




తనే ఆరాటంతో అతన్ని బాధపెడుతూ ఉన్నది. దానికి తను శిక్ష అనుభవించకతప్పదు, ఎప్పటికయినా. అతని కేమీ కీడు కలగదు.

సుందరి కనులవెంట నీరు కారి చెంపల్ని తడిపేసింది.

శేఖరాన్ని చూడాలని మనస్సు తొందరపెడ్తింది. ఆ కోరికని ఎంత ప్రయత్నంచేసినా అణచుకోలేక పోయింది సుందరి. ఆ విషయంలో జేలయే అయింది.

బయట చినుకు శబ్దం మొదలుపెట్టింది, ఒకటొకటిగా.

అప్రయత్నంగానే చెప్పులు తొడుక్కుని వరండా లోనికి నడిచింది సుందరి.

వీళ్ళు ఎవళ్ళు ఇంకా తిరిగిరాలేదు. ఏమయ్యారో? ఎక్కడ చిక్కుపడ్డారో?

తలుపు వేసి తాళం బిగించి నాలుగడుగులు వేసింది సుందరి.

బజారుదాటి మలుపు తిరగగానే చినుకులు పెద్దవయ్యాయి.

గబగబా నడిచింది సుందరి. దీపాలు ఏవీ లేవు కనుచూపుమేరలో.

చినుకులు దబదబా పడటం మొదలుపెట్టాయి. తడుస్తూనే నడిచింది సుందరి. శేఖరాన్ని చూడాలి. హాస్పిటల్ ఇంకా చాలాదూరం ఉంది. శేఖరానికి ఎలా ఉందో, పాపం!

"సుందరీ!"

ఆ కేకకి పక్కకి తిరిగి చూసింది సుందరి.

దేవాలయ మండపం అంచున ఒదిగి నుంచున్నారు అందరూ.

కాంతమ్మగారు, రాణి, లలిత, కాంతమ్మగారి చంకను మాధవి ఉంది.

జాలిగా ఒకసారి వాళ్ళవైపు చూసి గబగబా అటుకేసి అడుగులు వేసింది సుందరి.

వానచినుకులు తీక్ష్ణంగా, సాంద్రంగా పడుతున్నాయి.

"అయ్యో! మాకోసం కంగారుపడి నువ్వు బయలుదేరావా, సుందరీ! నేను బయల్దేరుదామనుకుంటూనే ఉన్నాను. ఇంతలో వీళ్ళు వచ్చారు. ఇంతలోనే వాన వచ్చింది" అంటున్నది కాంతమ్మగారు.

తన చెంగుతో సుందరి తల తుడిచింది ప్రేమగా, మృదువుగా దగ్గరకు తీసుకుని.

మాధవిని తన చేతుల్లోకి తీసుకుంది సుందరి. శేఖరాన్ని చూడాలన్న కోరిక చెదిరిపోయింది. పెద్ద గాలి వీచింది. అప్పటికి తాత్కాలికంగా మబ్బులు చెదిరిపోయాయి. నల్లగా వెనకదించి మరో మబ్బు కమ్ముకుని వస్తున్నది, ఆకాశం అంతా ఆక్రమిస్తూ.

అందరూ గబగబా నడిచారు, ఇంటివైపు. శేఖరం ఎలా ఉన్నాడో, పాపం! ఇల్లు దగ్గిరపడింది. సుందరి మనస్సు హాస్పిటల్‌దగ్గిర తిరుగుతున్నది.

"అన్నట్టు, నీకు చెప్పానా, అమ్మాయ్!? ఊర్మిళ తెలుసుగదా నీకు? మద్రాసులో ఉద్యోగమట!— వాళ్ళ అన్నయ్య, నీకూ తెలుసేమో? పాపం, అతను ఈ మధ్యాహ్నం పోయాడట! అతని తల్లి [illegible]గారు ఇది విని పడిపోయుండట ఉన్నది ఉన్నట్టుగా, స్మృతి పోయి. ఏం ఉబ్బులో ఏమో!" అమ్మ అంటున్న ఈ మాటలకు సుందరి మనస్సు ముక్కలుగా అయింది. మనస్సు మూగగా రోదించింది ఒంటరిగా, అనిపోయింగా.

గుండెల్లో అగ్నిపర్వతాలే బద్దలయ్యాయి! కాళ్ళు తడబడ్డాయి.

కాళ్ళలో నిస్సత్తువ సుందరి తూలిపోబోయేటట్టు చేసింది.

"ఏమయిందే, తల్లీ?" కాంతమ్మ కంగారుగా రెక్క పట్టుకుంది.

"ఏం లేదు. రాయి తగిలి తూలాను" అంది సుందరి. గొంతు వణికింది.

నలుగురి అడుగులూ గబగబా పడ్డాయి. వర్షం మళ్ళీ ప్రారంభమయింది. సుందరి వెనకబడింది. ఇల్లు దగ్గిరపడింది, ఇంకొన్ని.. ఇంకా పది అడుగులు.

"అక్కా! ఏడుస్తున్నావా? ఎందుకు?" సుందరి చెంపమీద తన చిన్ని చెయ్యి వేసి, కన్నీరు తుడుస్తూ జాలిగా సుందరివంక చూసి, అడిగింది చిన్ని మాధవి.

"ఏంలేదు, తల్లీ! కంట్లో నలక పడింది."

మాధవిని కావలించుకుని ముద్దు పెట్టుకుంది సుందరి. ఆ రాత్రంతా వర్షం కురుస్తూనే ఉంది.

ఆ రాత్రి సుందరికి కన్నులు మూతలు పడలేదు. తలనెప్పిగా ఉందని ఏమీ తినలేదు. ఆ సంగతి ఆ రాత్రంతా సుందరి ఒంటరిగా కూర్చుని ఏడ్చిన సంగతి — ఆ ఇంట్లో ఎవరికీ తెలియదు.

సుందరి ఆ మరునాడు మామూలుగానే కాలేజీకి వెళ్ళటమువల్ల ఎర్రబడిన ఆమె కన్నులు ఎవరికీ అనుమానం కలిగించలేదు.

కాని, సుందరిలోని మరొక సుందరి ఆ రాత్రి చచ్చిపోయిందని, కనీసం సుందరికైనా తెలుసా? ★